ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 107 శనివారం 19-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

- ఎక్కడా కానరాని నర్సరీల హడావిడి
- సామాజిక అడవుల బాధ్యతను విస్మరించిన మంత్రి ?



నిజామాబాద్,ఏప్రిల్18: తెలంగాణలో చేపట్టిన హరితహారం మంచి ఫలితాలు ఇచ్చింది. అయితే అందులో మంచిచెడులను విశ్లేషించి ముందుకు సాగాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా ఎక్కడా ఆ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. మొక్కలను నాటాలని సోషల్ ఫారెస్ట్, ఈజీఎస్ శాఖల అధికారులు దృఢనిశ్చయంతో గతంలో పనిచేశారు. కోతులు వాపస్ పోవాలన్న కెసిఆర్ నినాదాం కూడా బాఆనే పనిచేసింది. కానీ ఇప్పుడు అలా జరగడం లేదు. మానవజాతి మనుడగకు చెట్లు సజీవసాక్ష్యం. వృక్షాలు అంతరించడం వల్లనే సరైన వర్షాలు కురువడం లేదని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. వరుణ దేవుడు కరుణించడంతో చాలాచోట్ల నాటిన మొక్కలు జీవం పోసుకున్నాయి. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇది నిరంతరాయంగా కొనసాగాలి. దీనికి పెద్దపీట వేయాలి. హరితహారాన్ని ఒక మహోత్తర ఉద్యమంగా ముందుకు తీసుకెళ్ళాలని కెసిఆర్ సన్నాహాలు చేసారు. మొక్కలు నాటించి ఈజీఎస్ కూలీల ద్వారా నాటిన మొక్కల చుట్టూ రక్షణ కంచెలు సైతం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసారు. గత హరితహారంలో పాఠశాల, ప్రభుత్వ దవాఖాన, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరుపట్టేలా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో వివిధ శాఖల ఆధ్వర్యంలో పండ్లు, పూలు, అటవీ, మిశ్రమ జాతి మొక్కలతో ఇతర మొక్కల పెంపకాన్ని చేపట్టింది. వన విభాగం కింద ఒకటి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నర్సరీలను నెలకొల్పి మొక్కల పెంపకం చేపట్టారు. ఈ నర్సరీల్లో పండ్ల విభాగంలో జామ, ఉసిరి, నిమ్మ, బొప్పాయి, కర్జూరా, ఫ్లవరింగ్, సాధారణ మొక్కలు కానుగ, చింత, నీలగిరి, కుంకుడు, వెదురు, వంటి మొక్కలు పెంచారు. నర్సరీలో ఉన్న మొక్కలకు నీరుపట్టి బతికించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకుంటూ, ఆయా నర్సరీ బాధ్యులకు ఎప్పటి కప్పడు సూచనలు ఇస్తూ, వాటిని సందర్శిస్తూ, మొక్కల ఎదుగుదల తీరును పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కాగానే జూలైలో కార్యక్రమం ప్రారంభం అయ్యేది. కానీ అటవీశాఖ మంత్రిగా కొండా సురేఖ అడవుల రక్షణ పెంపకంపై ఎక్కడా శ్రద్ధ పెట్టడం లేదు. నిరంతరాయంగా మొక్కలు పెంచే విధంగా కార్యాచారణ చేయడం లేదు. దీంతో మొక్కల పెంపకం అటకెక్కింది.



# ఆటకెక్కిన మొక్కల పెంపకం

## బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట

ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న పార్టీ అధినేత కెసిఆర్



గజ్వేల్,ఏప్రిల్18: ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ అధినేత కెసిఆ సూచించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాల న్నారు. సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకు లతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు–, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పైసల్లేవ్

### మాజీ మంత్రి ఎర్ర బెల్లి

- తగ్గిన పాజిటివిటీ
- డబ్బుల్లేవ్, జనమే స్వచ్ఛందగా రావాలి
- నేను చెప్పినట్లు 30మంది సెట్టింగ్ లను మారిస్తే వొడిపోయే వాళ్ళం కాదు
- సామాన్య ఎన్నారై చేతిలో ఓటమి తోనే నైరాశ్యంలో మాట్లాడిన మాటలు అంటున్న జనం..

తొలి సమయం డెస్క్ హైదరాబాద్ ఏప్రిల్ 18: " ఈనెల 27వ తారీకు వరంగల్లో జరగబోయే టిఆర్ఎస్ రజతోత్సవ సభ పై ఆ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యే ల్లో ఉత్సాహం సన్నగిల్లిందా! జనం నాడీని ముందే తెలుసుకొని వాళ్ల పై వాళ్ళకే నమ్మకాన్ని కోల్పోయారా! టిఆర్ఎస్ రజితోత్సవ సభ ఫెయిల్యూర్ అవుతుంది అనే అంచనాలు ముందే ఉన్నాయా! అందుకే పైకి బలంగా పనిచేస్తున్నట్లు ఉన్నప్పటికీ మాజీ ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు జన సమీకరణ కోసం మొక్కు బడిగా చేస్తున్నారా అంటే ఎర్ర బెల్లి మాట్లాడిన మాటల ఆధారంగా నిజమే అని సమాధానాలు వస్తున్నాయి"




## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

### కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు

పలుచోట్ల కూలిన చెట్లు..ట్రాఫిక్‌కు అంతరాయం

నగరంపై కుములో నింబస్ మేఘాలు ఆవరణ




హైదరాబాద్,ఏప్రిల్18: హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది.

హైదరాబాద్,ఏప్రిల్18: హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు- చేసుకుంది. బషీర్‌బాగ్‌లో పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## ఛత్తీస్‌ఘడ్‌లో 33 మంది నక్సల్స్ లొంగుబాటు

అందరూ లొంగిపోవాలని అమిత్ షా పిలుపు



రాయ్‌పూర్,ఏప్రిల్18: వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలైట్లను తుదముట్టిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గురువారం మరోమారు ప్రకటించిన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో 33 మంది నక్సలైట్లు శుక్రవారంనాడు లొంగిపోయారు. వీరిలో 17 మంది నక్సల్స్‌పై రూ.49 లక్షల రివార్డు ఉంది. తాజాగా లొంగిపోయిన వారిలో తొమ్మిది మంది మహిళలతో సహా 22 మంది సీనియర్ పోలీసులు అధికారులు, సీఆర్‌పీఎఫ్ ముందు లొంగిపోయారు. ఆ తర్వాత మరో 11 మంది పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. వీరిలో ఇద్దరు మహిళా నక్సల్స్ ఉన్నారు. మావోయిస్టు సిద్ధాంతాల భావజాలం, స్థానిక గిరిజనలపై జరిగిన దురాగతాలపై విసిగిపోయి లొంగిపోతున్నట్టు- వీరంతా ప్రకటించారని సుక్మా సూపరింటెండెంట్ ఆఫో పోలీస్ కిరణ్ చవాన్ తెలిపారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు- రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రివార్డులను అందచేస్తామన్నారు. అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ సాధ్యమైనంత త్వరగా లొంగిపోవాలని, జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం నాడు మరోసారి పిలుపునిచ్చారు. 2026 మార్చి 31 కల్లా నక్సల్స్ బెడద నుంచి దేశానికి విముక్తి కలిగించాలనే కృతనిశ్చయంతో కేంద్రం ఉందని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో 22 మంది మావోయిస్టులను కోబ్రా కమెండోలు, ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేశారని, వారి నుంచి అధునాతన ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నారని అమిత్‌షా తెలిపారు. 11 మంది మావోయిస్టులు కూడా సుక్మా జిల్లా బడేసేటీ- పంచాయతీలో లొంగిపోయారని, దీంతో నక్సల్స్ బెడద నుంచి ఆ పంచాయతీకి విముక్తి లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# 21న పాలకుర్తిలో మెగా జాబ్ మేళాని సద్వినియోగం చేసుకోగలరు

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 18**

. పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఎర్రబెల్లి దయాకర్ రావు మెగా జాబ్ మేళాను యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలి. బి ఆర్ ఎస్ పార్టీ తొర్రూరు సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజుపాలకుర్తి, తొర్రూరు :- గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు తొర్రూరు బి ఆర్ స్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సోమవారం 21 తేదిన పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల బృందవన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొంటారని తెలిపారు. ఈ జాబ్ మేళాకు 100 పైగా వివిధ కంపెనీలు రానుండగా, 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఎంతో మంది ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఉపాధి కల్పించడం కొరకు వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులు వారి ప్రతిభకు పదును పెడితే ఉద్యోగాలు అవే వెతుక్కుంటూ వస్తాయని తెలిపారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి ఆయా కంపెనీలు శిక్షణ ఇస్తారని




తెలిపారు. ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ, డిప్లమో అర్హత గల 18 సంవత్సరాలు పైబడిన యువతి, యువకులు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 8978511384 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ నెల21 న పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోగలరు. కార్యక్రమంలో తొర్రూరు మండల యూత్ మరియు సోషల్ మీడియా నాయకులు నలమాస సంపత్, బొమ్మర వినోద్ , బాణోత్ వాసు, బాల్య ప్రశాంత్, గడ్డం సృష్టి తదితరులు పాల్గొన్నారు.

# ఎకో టూరిజంపై వేగంగా అడుగులు వేయండి

**- పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు అవసరం**

**- తెలంగాణ సెక్రటేరియట్‌లో హరిత నిధి రివ్యూ సమావేశం**

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 18**

హైదరాబాద్ తెలంగాణలో ఎకో టూరిజంపై వేగంగా అడుగులు వేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. విదేశీయులను కూడా ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని సూచించారు. దీనికి సంబంధించి అటవీ, టూరిజం, పరిశ్రమల శాఖలతో కూడా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు కీలకమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. తెలంగాణ సచివాలయంలోని అటవీ మంత్రి శాఖ పేషిలో 'తెలంగాణ హరిత నిధి' రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, పీసీసీఎఫ్(వైల్డ్ లైఫ్) ఏలూ సింగ్ మేరు, డాక్టర్ సువర్ణ(క్యాంపా), సీసీఎఫ్ డాక్టర్ జి. రామలింగం(సోషల్ ఫారెస్టు), డాక్టర్ బీమా నాయక్, డాక్టర్ ప్రభాకర్,(సీసీఎఫ్), పలు జిల్లాల డీఎఫ్ఓలు, ఆర్థిక శాఖ సహా ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరితనిధి వినియోగంపై సమగ్ర చర్చించారు. నర్సరీలను ఏర్పాటు చేయడం, మొక్కలు నాటడం, నీళ్లు పోయడం, సంరక్షించడం, మొక్కల లెక్కలు తేల్చడం, పచ్చదనంపై అవగాహన పెంచే కార్యక్రమాలు, ప్రణాళికల రూపకల్పన, అమలు, పర్యవేక్షణ వంటి అవసరాలకు మంత్రి సురేఖ ప్రత్యేక సూచనలు చేశారు. 2024-25 హరిత నిధి బడ్జెట్, 2025-26 బడ్జెట్ మీద మంత్రి అనుమతులను అధికారులు స్వీకరించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి, మన రాష్ట్రం పట్ల చాలా సానుకూలంగా ఉన్నారని గుర్తు చేశారు. ఏమైనా పెండింగ్



అంశాలు ఉంటే త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫారెస్ట్ ఫైర్స్ మీద కూడా సమావేశంలో చర్చ జరగ్గా వాటిని తగ్గించేందుకు ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాలపై మంత్రి ఆరా తీశారు. వీటిపై రానున్న రోజుల్లో మరింత శాస్త్రీయంగా ముందుకు వెళ్ళేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు రాష్ట్రంలో వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఒకసారి వనాలను వీడిన వానరాలు మళ్ళీ అడవి బాట పట్టవని, అందువల్ల వాటి కోసం కొన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. హరిత నిధిలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీలలో ఇచ్చే మొక్కల్లో ఎక్కువగా వానరాలు తినే మొక్కలు అందజేయాలని సూచించారు. దాని వల్ల వాటిని సంరక్షించినట్టు అవుతుందని చెప్పారు. ఈ విషయంపై సమగ్రంగా నివేదికలు తయారు చేసుకోని ముందుకు వెళ్ళాలని అన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**రైతులకు హార్వెస్టర్ ద్వారా వరి కోత విధానం పై అధికారులు అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 18**

నెక్కొండ మండలం, గొట్లకొండ గ్రామంలో మహిళ సంఘాలచే నిర్వహించే గాయత్రి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి లు పాల్గొని ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణా ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరిత గతిన పూర్తయ్యేలా



అధికారులు చొరవ తీసుకోవాలి. గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేసవికాలం కాబట్టి వీలైనంతగా నీడలో ఉండాలని రైతులకు సూచించారు.ప్రజల సంక్షేమం,రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించి ప్యాడి క్లీనర్ లను పూర్తిస్థాయిలో ఉపయోగించి ధాన్యంలో తాలు లేకుండా , 17% మాయిశ్చర్ తగ్గకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభపై "ఎర్రబెల్లి వివాదస్పద వ్యాఖ్యలు"

**- జన సమీకరణకు డబ్బులు లేవు - సభకు స్వచ్ఛందంగా సమీకరణ జరగాలి**

**- ఐరానా పడుతున్న బిఆర్ఎస్ అగ్ర నాయకత్వం - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 18 :** టిఆర్ఎస్ రజితోత్సవ సభకు కోసం పాలకుర్తి నియోజకవర్గం లో సన్నాహక సభలో ఎర్రబెల్లి మాటలు వివాదాస్పదంగా మారాయి.. పార్టీ నాయకత్వం మొత్తంగా విచారణ వ్యక్తం అవుతోంది. ఐరా నాలో పడుతుంది అని తెలుస్తోంది సభకు జనాన్ని తరలించడానికి పైసలు లేవన్నారు, గతంలో జన సమీకరణకు మనిషికి 300 ఇచ్చేదన్నారు, ఇప్పుడు ప్రతిపక్షంగా ఆ పరిస్థితి లేదని కుండ బద్దలు కొట్టినట్లుగా మాట్లాడారు. ఒకపక్క లక్షలాదిగా జన సమీకరణ జరిగి ఈ సభ చరిత్రలో నిలిచిపోవాలని కేసీఆర్ పిలుపు నిస్తున్నారు. కానీ పాలకుర్తి నియోజకవర్గం లో ఎర్రబెల్లి అందుకు విరుద్ధంగా మాట్లాడడం హాట్ టాపిక్ గా మారింది గతంలో పార్టీ ఓటమి పాలు కావడానికి అనేక విషయాలు క్రోడీకరించారు. పార్టీ ఓటమికి



కారణం సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చాలని చెప్పానన్నారు, కాని టిఆర్ఎస్ అధిష్టానం నా మాటలు వినలేదు అన్నారు. కెసిఆర్ ఓటమి మన మంచికే జరిగిందని, ఓటమి మన భవిష్యత్తుకు సూచనగా తీసుకొని ఉత్సాహంగా పనిచేయాలని కెసిఆర్ వారించినట్లు వినికిడి, ఎర్రబెల్లి పాజిటివిటీ తగ్గింది అనడానికి ఆయన నిరుత్సాహంతో మాట్లాడిన మాటలే నిదర్శనంగా తెలుస్తోంది.అయితే సామాన్య ఎన్నారై పై ఓడిపోవడం వలన ఎర్ర బెల్లి నైరాశ్యంలో మాట్లాడుతున్న మాటలుగా టాక్ నడుస్తోంది కనుక రజ తోత్సవ సభ సక్సెస్ పై భిన్న అభిప్రాయాలు మాత్రం ఉన్నాయి వేచి చూద్దాం..

## 139 వ" మే డే" ను జయప్రదం చేయండి

**ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా**

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 18**




139వ మేడే ను జయప్రదం చేయాలని, మే డే స్ఫూర్తితో పని గంటల పెంపుకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, లివింగ్ వేతనంకై, కనీస పెన్షన్ 9000 రూపాయల కోసం పోరాడాలని టి యు సి ఐ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి, మెమోరియల్ ట్రస్ట్ భవనంలో మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు. ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే బలమైన కార్మిక, ప్రజా పోరాటాలే మార్గం అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు.ఈ సమావేశంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సహాయ కార్యదర్శి నూప భాస్కర్ ఉపాధ్యక్షులు గోపాలరావు కోశాధికారి పాయం వెంకన్న, కమిటీ సభ్యులు మల్లెల వెంకటేశ్వర్లు వేముల గురునాథం మల్సూరుజాన్, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 18**



జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 11వ డివిజన్ పాలిమార్ హోటల్ లైన్ లో ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి 15 లక్షల రూపాయల విలువ గల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయముతో ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలి

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 18**



ఇల్లందు పట్టణ పోలీస్ వారి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేయడం జరిగింది ఇల్లందు డిఎస్పి గారు ఆదేశానుసారం గోవింద్ సెంటర్ లో ఇల్లందు పట్టణ ఎస్ ఎస్ ఓ గారు మరియు ఎస్సై సూర్యం ఎస్సై హాసీనా సిబ్బంది ఆధ్వర్యంలో వాహనములు తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇల్లందు డిఎస్పి, చంద్రబాను మాట్లాడుతూ హెల్మెట్ పైన అవగాహన కల్పించడం జరిగిందిహెల్మెట్లు పెట్టుకోకపోవడం వలన ఏదైనా ఆక్సిడెంట్ జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది కావున అందరూ వాహనదారులు హెల్మెట్ వాడాలని పెట్టుకోవాలని తెలియజేయడం జరిగింది అతివేగంగా నెగ్లెట్ గా నడపరాదు అదేవిధంగా లైసెన్స్ లేకుండా పత్రాలు లేకుండా వాహనదారులు ఉండరాదు అటువంటి వారి పైన ఫైనల్ విధించడం జరుగుతుంది.డిఎస్పి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు గంజా గుట్కా లాంటి సేవించరాదని యువతకు ఉద్బోధించడం జరిగింది

## రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజోయ్‌పాల్‌ను కలిసిన కలెక్టర్ ప్రావీణ్య

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 18**



తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు శుక్రవారం విచ్చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిశారు.హనుమకొండ డి.సి.సి. బ్యాంకు ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన శిక్షణ %ద% కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు రాగా ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్యకు హరిత నివాళులు

## వన ప్రేమి-జన ప్రేమి వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య



**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 18:**
జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లో వన ప్రేమి -జన ప్రేమి స్వచ్ఛంద సేవా సంఘం మరియు అటవీ శాఖ మరియు పర్యావరణ ప్రేమికుల ఆధ్వర్యంలో మండల కేంద్రం లో పద్మశ్రీ వన జీవి రామయ్యకు హరిత నివాళులు అర్పించారు ర్యాలీ ప్రదర్శన అనంతరం అంగడి సెంటర్ లోని భారీ వృక్షానికి వన జీవి రామయ్య గచిత్ర పటాన్ని ఏర్పాటు చేశారు తదనంతరం అక్కడికి వచ్చిన ప్రజలను ఉద్దేశించి వన ప్రేమి డాక్టర్ పులు సం సాంబయ్య మాట్లాడుతూ వనజీవి రామయ్య మన మధ్యలో లేకపోయినా ఆయన పర్యావరణ రక్షనే ద్యేయంగా కోటికి పైగా వృక్షా లను నాటి భూమిమీద ఉన్న సమస్త జీవకోటికి ఆదర్శ ప్రాయుడు అయ్యాడు అన్నారు భూమి మీద ఉన్న పశు పక్ష్యాధులకు తోబుట్టువు అయ్యాడు అని కొనియాడారు ప్రతి ఒక్కరు పద్మశ్రీ వన జీవి రామయ్య జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని మొక్కలను విరివివిగా పెంచి పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడాలని పిలుపు నిచ్చరు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అతడు పర్యావరణానికి చేసిన సేవను గుర్తించి ఏకో పార్కులకు పద్మ శ్రీ వన జీవి రామయ్య పేరు నామకరణం చేయాలనీ అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై వన జీవి రామయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశాడు ఇంకా అతని జీవిత చరిత్రను పాఠ్యంశాలలో చేర్చినట్లయితే విద్యార్థులు బాల్యం నుండే పర్యావరణం, మొక్కల పెంపకం పైన ఆసక్తిని పెంచుకుంటారున్నరు ఈ కార్యక్రమం లో కొత్త గూడ మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, సాదిరెడ్డి పల్లి పాఠ శాల హెడ్ మాస్టర్ కల్తీ శ్రీనివాస్ పర్యావరణ ప్రేమికులు మంకిడి ఉపేందర్, గట్టి సమ్మయ్య, జోగా సంపత్, ఈసం సమ్మయ్య, పత్తిపాక వెంకన్న చారి, పూనెం సందీప్,ఏంపల్లి రమేష్,అటవీ శాఖ నుండి రాకేష్, అశోక్, రవి, రమేష్, భాగ్య, రజిని, లక్ష్మీ, వసుమతి, శిరీష తదితరులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పైసల్లేవ్

- మాజీ మంత్రి ఎర్ర బెల్లి
- తగ్గిన పాజిటివిటీ
- డబ్బుల్లేవ్, జనమే స్వచ్ఛందగా రావాలి
- నేను చెప్పినట్లు 30మంది సెట్టింగ్ లను మారిస్తే వొడిపోయే వాళ్ళం కాదు
- సామాన్య ఎన్నారై చేతిలో ఓటమి తోనే నైరాష్యంలో మాట్లాడిన మాటలు అంటున్న జనం..

" ఈనెల 27వ తారీకు వరంగల్లో జరగబోయే టిఆర్ఎస్ రజతోత్సవ సభ పై ఆ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యే ల్లో ఉత్సాహం సన్నగిల్లిందా! జనం నాడీని ముందే తెలుసుకొని వాళ్ల పై వాళ్ళకే నమ్మకాన్ని కోల్పోయారా! టిఆర్ఎస్ రజితోత్సవ సభ ఫెయిల్యూర్ అవుతుంది అనే అంచనాలు ముందే ఉన్నాయా! అందుకే పైకి బలంగా పనిచేస్తున్నట్లు ఉన్నప్పటికీ మాజీ ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు జన సమీకరణ కోసం మొక్కు బడిగా చేస్తున్నారా అంటే ఎర్ర బెల్లి మాట్లాడిన మాటల ఆధారంగా నిజమే అని సమాధానాలు వస్తున్నాయి"



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ ఏప్రిల్ 18:**
ఈనెల 27 వరంగల్ ఎల్కతుర్తి లో బిఆర్ఎస్ రజతోత్సవ సభకోసం పాలకుర్తి నియోజకవర్గం లో సన్నాక సభలో మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడిన మాటలు సర్వత్ర వైరల్ అవుతున్నాయి ఆ పార్టీ శ్రేణులను కలవరానికి గురిచేస్తున్నాయి. జనాలు ఏ స్థాయి లో వస్తారో తెలువని పరిస్థితి అన్నారు, గతంలో సభలు సమావేశాలకు జనాన్ని సమీకరించడానికి మనిషికి 300 ఇచ్చేదని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఆ పరిస్థితి లేదని అన్నారు. పది సంవత్సరాలు ఆర్థికంగా రాజకీయాంగా, అన్ని అంగుల్లో ఆ పార్టీ ఎమ్మెల్యే లు మంత్రులు సెకండ్ శ్రేణి నాయకులు వెలుగు వెలిగారు ఓ సందర్భంగా 30 సంవత్సరాలు మాదే అధికారం అంటూ టిఆర్ఎస్ బీరాలు పలికింది అధికారం పోయిన సంవత్సరం నర లోనే, ఒక బలమైన ప్రతిపక్షంగా నిలబడవలసిన విఆర్ఎస్ పార్టీ మొదటి సా రిగా జరుపతలపెట్టిన రజతోత్సవ సభకు డబ్బుల్లేవు, ఎంతమంది వస్తారో అనేది గ్రామాల్లో స్వచ్ఛందంగా నిర్ణయించుకుని రావాలని అనడం లోని అంతర్యమేమిటని జనాల్లో టాక్ నడుస్తోంది. రజతోత్సవ సభ చారిత్రాత్మకంగా నిలిచిపోవాలని లక్షలాది మంది జనాన్ని తరలించాలని ఒకపక్క కేసీఆర్ పిలుపు నిస్తున్నారు, కానీ ఎర్రబెల్లి ఎర్రబెల్లిలో నిరాశావాదం ఆయన మాటలద్వారా తేటతెల్ల మౌతుందనే అనుమానాలకు తావిస్తోంది. మాములు ఎన్నారై పై వోడి పోయాను అనే నైరాష్యం కూడా ఎర్రబెల్లిని ఆవరించింది అందుకే ఆయన భలహీనంగా మాట్లాడుతున్నారు, అనే టాక్ నడుస్తోంది పైగా కెసిఆర్ నేను చెబితే వినలేదు, 30 మంది సెట్టింగ్ ఎమ్మెల్యేలను మారిస్తే టిఆర్ఎస్ ఓడిపోయేది కాదు అని మాట్లాడారు. అయితే ఓటమి విజయాలకు నాంది అని కెసిఆర్ సరిపెట్టుకుంటున్నారు. ఏది ఏమైనా తెలంగాణా లో బి ఆర్ ఎస్ మనుగడ నిర్ధారణకు రావాలి అంటే రజితోత్సవ సభ సక్సెస్ పై ఆధారపడి ఉంటుంది.. వేచి చూద్దాం

# జీసస్ యేసుక్రీస్తు బోధనలుశాంతి సందేశాలు

## గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువను మోయుచున్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్ 18**
జీసస్ ఏసుక్రీస్తు మానవాళి కోసం చేసిన త్యాగం ఈరోజు గుర్తు చేసుకోవాల్సిన అవసరం చాలా ఉందని , క్రీస్తు జీవితకాలంలో చేసిన ప్రేమ దయ క్షమాభిక్ష లాంటి బోధనలు ప్రపంచంలో సూర్య చంద్రులు ఉన్నంతవరకు శాంతి సందేశాలుగా నిలిచిపోతాయని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ మత విశ్వాసపరులు గ్రామంలో సిలువను మోస్తూ క్రీస్తు ప్రార్థనల తో భారీగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ క్రైస్తవులతోపాటు తాను సైతం సిలువను మోసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మానవాళి చేసిన పాపాలకు తాను సిలువ వేయబడ్డాడని, జీసస్ శత్రువుల పట్ల కరుణ, అనాధల కొరకు దయ ప్రేమ, ప్రజల పట్ల త్యాగం లాంటివి మనమందరం స్పూర్తిదాయకంగా, ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. లోకంలో అధర్మం పెరిగినప్పుడు కొన్ని కాలాల్లో కొంతమంది మహా పురుషులు జన్మిస్తారని, 2000 సంవత్సరాల క్రితం జీసస్ అవతరించి ఆనాడు జరిగే రాజుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించి, వివిధ ప్రాంతాల్లో తిరిగి కుష్టు మూగ గుడ్డి వారిని తన మహిమలతో, తన బోధనలతో బాగు చేయడం జరిగిందని, దీనిని



జీర్ణించుకోలేని నాటి రాజులు తనపై రాజద్రోహ నేరం మోపి సిలువ వేయడం జరిగిందని, శిలువపై రక్త మోడుతున్నప్పటికీ క్షమ దయ తో తనను శిక్షించే వారిని సైతం క్షమించమని యెహోవాను ప్రార్థించారని బైబిల్ చెపుతుందని తెలిపారు. 40 రోజులుపాటు దీక్షతో ఉన్నవారిని, ఈరోజు ఉపవాసం ఉండి ఈ కార్యక్రమం చేయుచున్న వారందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుండ్ల వెంకన్న మోదుగు ఆనందరావు, ఆదూ రి వీరమ్మ, పలిమల ఆరోగ్యం, మరియు క్రైస్తవ మత విశ్వాస పరులు, పరిజన స్త్రీలు పురుషులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## పెట్టి. వాగులో రాళ్ల తొలగించుకుంటూ దారి శుభ్రం చేసుకుంటున్న ప్రజలు

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్18 :**
ఒకరికి చెప్పడం కంటే మనం చేసుకోవడం మేలు. అనుకున్నారో ఏమో గ్రామ ప్రజలు. మొర్రేడు వాగు దాటడం కోసం. ఆనునిత్యం ఒక పెద్ద పోరాటమే జరుగుతున్నది.వర్షాకాలం వాగులు వచ్చి కష్టాలు. అవి తగ్గినాక మొత్తం రాళు తేలి నడవడానికి కష్టలు.ప్రతిరోజు వాగు దాటటము అంటే ఒక పెద్ద ఎవరెస్టు ఎక్కినంత సందంగా తయారవుతుంది. గుడ్డు గోదా పిల్లలు పెద్దవాళ్లు అనునిత్యం ఒక పెద్ద యుద్ధమే చేస్తున్నారు. వాగు దాటడానికి. కష్టాలను పూర్తిగా తొలగించుకోలేకపోయినా గుడ్డిలో మెల్లతీరుగా, తాత్కాలిక రాకపోకడలు జరగడం కోసం. తల కొన్ని డబ్బులు (వేసుకొని) కలెక్షన్ చేసుకుని తో వాగులో రాళ్లు సొంత ఖర్చులతో తొలగించుకుంటున్న ప్రజలు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 18**



దంతాలపల్లి మండలంలో దాట్ల రేపోణి గున్ని పెల్లి వేములపల్లి రామాంజిపురం పెద్ద ముప్పారం రామవరం బొడ్లాడ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్ సహకారంతో పిఏసిఎస్ చైర్మన్ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం వివిధ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న తండ రాములు దుండి వెంకటేశ్వర్లు గుండ గాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని

# ముస్లింల మానవహారం

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 18**



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఇల్లందు పట్టణములో ఉన్న అన్ని మసీదుల్లో ఎక్కడికక్కడ శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు అందరూ మానవహారం నిర్వహించారు.అందులో భాగంగా జామా మసీదు నుండి ప్రదర్శనగా వచ్చి పాత బస్టాండ్ మెయిన్ రోడ్ పై పెద్ద ఎత్తున భారీ మానవహారంగా ఏర్పడి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనలతో వక్ఫ్ సవరణ చట్టం2025 కు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడంతో పాటు పట్టణంలో మానవహారం నిర్వహించారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీల, మైనారిటీ సంఘాల జేఏసీ నాయకులు ముస్లిం కమిటీల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు ఈరోజు నిర్వహించిన మానవహారం కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ముస్లిం మత పెద్దలు మరియు కాంగ్రెస్ , బీఆర్ఎస్, సీపిఎం, సీపీఐ, రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం యువకులు అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు

## సీతారామ ప్రాజెక్ట్ మీద అఖిలపక్షం ఏర్పాటు కోసం

# ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన గుమ్మడి నరసయ్య

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 18**



సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలకు ఇవ్వాలని ఇల్లందు అఖిల పక్ష నేతలు అధికారులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో 18-3-25, నా అసెంబ్లీ జరుగుతున్న సమయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రులు ఎమ్మెల్యేల సమక్షంలో ఇల్లందు అఖిలపక్ష నేత గుమ్మడి నరసయ్య గారిని పిలిపించుకొని సీతారామ ప్రాజెక్టు నీళ్ల విషయంలో జరుగుతున్న విషయంపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిగారి ని, ముఖ్యమంత్రి గారు ఉమ్మడి ఖమ్మం జిల్లా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడాలని ఆదేశాల మేరకు ఈరోజు గుమ్మడి నరసయ్య గారు గోపగాని శంకర్రావు బండారు మోహన్ రావు జల సౌధలో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో మంత్రి గారిని కలవడం జరిగిందన్నారు త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మిమ్మల్ని ఆహ్వానిస్తాం అని తెలియజేయడం జరిగిందన్నారు.

# రాజీవ్ యువ వికాసం పై కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 18**
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజు యువ వికాస్ పథకం పై మండల్ లేవల్ కమిటీ ద్వారా పారదర్శకంగా యూనిట్స్ ఎంపిక జరగాలని ప్రభుత్వ నిబంధనల మేరకు రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి నియుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి పుష్పలత, ఇ డి ఎస్ సి కార్పొరేషన్ అధికారి సురేష్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్యలు పాల్గొన్నారు.



